"శ్రీమతి పానాగారున్నారండీ?" అంటూ, గొంతు కొద్దిగా మార్చి, వీధిగేటుచాటున నిలబడి అడిగాడు రామనాథం.

ముఖానికి అడ్డు పెట్టుకుని పేపరు చదువుతున్న శర్మ, "ఉన్నారు. లోపలకు రండి" అంటూ వరండాలో నుండి లోపలకు వెళ్ళాడు.

రామనాథం, శర్మ మంచి స్నేహితులు. చుట్టరికం తిరగవేస్తే, శర్మ భార్య రామనాథానికి చెల్లెలవుతుంది.

రామనాథం వరండాలో ఉన్న కుర్చీలో కూర్చుని లోపలనుండి వినబడే సంభాషణలు వింటున్నాడు.

"సుగుణా! ఎవరో వచ్చారు. బహుశా నిన్న వచ్చిన ఆయనే వచ్చి ఉంటాడు. త్వరగా మేకప్ అవు" అన్నాడు శర్మ.

"ఇంకా కాఫీ అన్నా అవలేదు. మీరు మాట్లాడండి" అంది శర్మ భార్య.

"నేనా?. . ."

"అవునండి. నా కెందుకండీ ఈ గొడవలు? ఇలా వచ్చిన ప్రతి పరాయివ్యక్తితోను నేను మాట్లాడ నండి."

"ఈ ఒక్కసారి, ప్లీజ్ ఆ ఆకుపచ్చ పట్టుచీర కట్టుకో. . ." అంటూ శర్మ ప్రాధేయపడ్డాడు.

ఎంత ఇష్టంలేకపోయినా, చేసుకున్న మొగుడు కాళ్ళా వేళ్ళాపడి బతిమాలుతూంటే కాదనే భార్య ఉంటుందా? సరేనంది.

రామనాథంమటుకు ఆలోచనలో పడ్డాడు.

వాకిలి కర్టెన్ పక్కకు నెట్టి సుగుణ వరండాలోకి వచ్చింది.

ఎదురుగా కూర్చున్న రామనాథాన్ని చూచి "అన్నగారండీ" అంది.

ఆమె వెనకనే ఉన్న శర్మ "నువ్వురా!" అన్నాడు తెల్లబోయి.

"భార్యా భర్తలు ఎక్కడకన్నా ప్రయాణమా?" అని ప్రశ్నించాడు రామనాథం, ఏమి తెలియనట్లుగా.

"అన్నగారూ! వినండి. ముక్కూ, ముఖం తెలియని పరాయిమనిషితో నన్ను మాట్లాడమంటారేమండీ?" అని భర్తమీద ఒక కంప్లయింటు చేసింది సుగుణ.

"ఏమిటిరా అది?"

"నువ్వుకూడా అలా అంటే ఎలాగు? శ్రీమతి 'పానా' ఎవరు? నేనా? మీ చెల్లెలా?"

"నువ్వేగా?. . ."

"అలా అనండి, అన్నగారూ!"

"నేనురా! నేనా శ్రీమతిని?. . ." రెట్టించాడు శర్మ.

"ఇదీ వరస, అన్నగారూ! ఆయన చెప్పిందికాదన్నామో ముక్కుమీద ఉంటుంది కోపం" అంది సుగుణ.

"ఇంతకూ, ఎందుకురా అస్తమానమూ ఆ పిల్లతో అలా గిల్లికజ్జాలు పెట్టుకుంటావు?" అన్నాడు రామనాథం.

"నిన్న ఏం జరిగిందో తెలుసా?" అంటూ శర్మ చెప్పటం ప్రారంభించాడు.

"ఒకాయన వచ్చాడు. ఆయన నిత్యశ్రీ పబ్లికేషన్స్ స్థాపించాడుట. ఒక వారంరోజులలో విద్యామంత్రిగారు ప్రారంభోత్సవం జరుపుతారట. ఆయన పేరు ధనంజయరావు.

'నీరేనండి శ్రీమతి పానాగారు' అంటూ సుగుణని పరిచయం చేశాను.

వాళ్ళిద్దరిమధ్య లాంఛనప్రాయంగా నమస్కారములు ఇచ్చిపుచ్చుకోవడం ముగిసింది.

'మొట్టమొదటి పుస్తకం శ్రీమతి పానా గారి కథలు అని అచ్చువేయదలుచుకున్నాను' అంటూ ధనంజయరావు ఇలా చెప్పుకునిపోవటం సాగించాడు.

'ఐదే అయిదు కథలు చాలు. టైము ఎక్కువ లేదు. అందుకని మీరు వ్రాసే కథలు పేర్లు, కథా వస్తువుకూడా నేనే చెప్తున్నాను.

ఒకటవ కథ లేచిపోయిన మనిషి. అంటే పెండ్లికి ప్రతంరోజు, ఆ పెళ్ళికి ఇష్టంలేక పెళ్ళికూతురు లేచిపోతుంది. మగపెళ్ళివారు వచ్చి, పిల్ల పెళ్ళికుమార్తె తండ్రిని నానాచివాట్లు పెట్టి అవమానంచేసి వెళ్ళిపోతారు. తండ్రి మనోవ్యాధితో మంచం ఎక్కుతాడు.

రెండవ కథ ఆత్మహత్య. తనను ప్రేమించిన వ్యక్తి మరో అమ్మాయిని వివాహం చేసుకుంటాడు. అది భరించలేక బావిలో పడి ఆత్మహత్యచేసుకుంటుంది.

'అన్నీ మీరే చెప్తున్నారే?' అంది సుగుణ మధ్యలో.

'వినండి. మూడో కథ ఆదర్శవివాహం. కాలేజీలో చేరిన అమ్మాయి, అబ్బాయి ప్రేమించుకుని, చదువుకు స్వస్తిచెప్పి ఎవరికి తెలియకుండా వెళ్ళిపోతారు. . . దీనిలో కొంచెం విషాదంకూడా కావాలి.'

'అంటే?' అన్నది సుగుణ.

'ఏమీలేదు. తల్లితండ్రులకు ఆ అమ్మాయి ఒక్కత్తే కూతురు. కూతురుకోరకు నవమాసాలు మోసి, కని, పెంచిన తల్లి దిగులుపడి చనిపోతుంది. తండ్రి మతిస్థిమితం లేనివాడవుతాడు.

నాల్గవ కథ పేరు రెండో పెండ్లి. వివాహం జరిగిన నూతనదంపతులు. ఇందులో కథానాయిక పెండ్లికిపూర్వమే మరొకరిని ప్రేమించి, శోభనపునాటి రాత్రి ఆ విషయం భర్తతో చెపుతుంది. అతను భార్య ప్రేమించినవానిని ఇంటికి తీసుకుని వస్తాడు. కొన్నాళ్ళు ఇంట్లో అట్టేపెట్టుకుని, వారిద్దరకు వివాహంచేసి, తాను ఏకాకిగా ఉండిపోతాడు. ఐదవ కథ యిలాంటిదే ఒకటి రాయండి.

'అదికూడా మీరే చెప్పండి. . .

'ఐతే వినండి. పిచ్చివాడు అనే కథ వ్రాయండి. బస్సుస్టాండులో కలిసిన ఒక అమ్మాయిని ప్రేమించి, అది ఆమెకు నివేదిస్తే, కాదంటే, పిచ్చివాడయిపోయిన ఒక రసికుడు' అంటూ ముగించాడు ధనంజయరావు.

'క్షమించాలి' మీరు చెప్పినట్లు మీకు కథలు కావాలన్నమాట' అంది సుగుణ.

'నాకు ఈ ఫీల్డులో అనుభవం ఉందండి. అందుకని అడిగాను. . .'

'అది నావల్ల కానిపనండి' అంది సుగుణ.

'ఆలోచించండి తిరిగి రేపు కలుసుకుంటాను' అంటూ వెళ్ళిపోయాడు ధనంజయరావుగారు."

ఉన్నారంటూ ముగించాడు శర్మ.

"ఇంతకూ ఆయన వస్తే ఏమని చెపుదామని అనుకున్నారు?" అన్నాడు రామనాథం.

జె. సి. శాస్త్రి

కథకుర్తి కథకుడు కర్మగాలి, తన పేరుకు 'శ్రీమతి'ని జోడించి కథలు వ్రాస్తే, అవి రచయిత్రి రచనలుగానే చలామణీ అవుతాయి. ఆ అదృశ్య రచయిత్రి ప్రచారం మంచి మలుపులే తిరుగుతుంది. కానీ ఆ రహస్యం ఎంతోకాలం దాగదు. నిజాన్ని నిర్భయంగా బయటపెట్టగలిగిన సాహసం లేనపుడు గుట్టు బయటపడనేకూడదు. ఆ గుట్టు సంసారానికి రట్టు కాకూడదు.

"శ్రీమతి పానానే అడగరా" అన్నాడు శర్మ

"శ్రీమతి 'పానా'గారంటే నేను కాదండి. మావారు" అంది సుగుణ కొంచెం కోపంతో.

"అయితే నేనా శ్రీమతి పానాను?" అన్నాడు విసురుగా శర్మ.

"మున్ముందటికి మీరే . . అన్నగారూ, మీరూ రండి. ఆయన వచ్చేటైముకు ఎవరో తేల్చుకుంటాం."

"ఎందుకురా అమ్మాయిని అలా ఏడిపిస్తావు? నువ్వని ఒప్పుకోరా" అన్నాడు రామనాథం.

"నేనా శ్రీమతిని?..."

"నువ్వేరా శ్రీమతివి..."

"మీ చెల్లెలు ... శ్రీ. . . అంతే."

"ఎందుకండీ అలా అన్నగారిమీదకూడా కోపం. ."

అంది సుగుణ.

"అసలు మీ అన్నయ్య కాదూ. . దీనికి కారణం?"

"ఆయన ఏం చేశాడు మధ్యన?"

"ఏం చేశాడా? విను.

'నీవు వ్రాసిన కథలు ఎందుకు పనికివస్తాయి, రచయిత పాటిబండ్ల నాగేశ్వరశర్మ అని పెట్టుకుంటే? ఒక పెన్‌నేమ్ పెట్టుకో. 'గృహశ్రీ' మొదలయినవి వద్దు. అలాంటి పేర్లు తెలుగు పాఠకులకు పాతవే. ఇంటిపేరులోని పా, పేరులోని నా తీసుకుని శర్మ వదలిపెట్టు 'పానా' అవుతుంది. శ్రీ పానా అంటే మూడు అక్షరాలు. 'శీన్‌తెరాఅక్‌అతారా' అన్నారు —శ్రీమతి పానా అను ఐదు అక్షరాలు. ఐదు లక్కీ నెంబరు. పాండవులు ఐదుగురు. విజయం తప్పకుండా చేకూరుతుంది. నువ్వు రాసే కథలను రచయిత్రి 'శ్రీమతి పానా' అని పేరుపెట్టు' అని ఉపాయం చెప్పాడు మీ అన్నయ్య. . ." అన్నాడు శర్మ.

"అయితే శ్రీమతి పానా అంటే మా చెల్లాయని చెప్పినా?" అన్నాడు రామనాథం.

"ఎవరన్నా ఇంటికి వచ్చి శ్రీమతి పానా ఎవరంటే నేనని అనమంటావురా?" అన్నాడు శర్మ.

"అలా అంటే నీ కథలకు ఫుల్‌స్టాప్. నీ కథలకు వచ్చిన పేరు ఒక్కసారి తలక్రిందులై మట్టికొట్టుకుపోతుంది" అన్నాడు రామనాథం.

"అయితే ఏం చెయ్యమంటావురా?" తిరిగి రామనాథం వైపు చూశాడు శర్మ.

"సుగుణా! ఇందులో భార్యత్యాగం భర్తకు ఎంతయినా అవసరం. భార్యను భర్తపేరుతో పిలవడం తప్పులేదు. కనక వాడికి అవసరం వచ్చినప్పుడల్లా 'శ్రీమతి

# మిసెస్ సానా

సానా' అంటే నువ్వే అవి అనుకో . . . శ్రీ ముకుందరావు అంటే ఆయన భార్యను 'శ్రీమతి ముకుందరావు' అని పిలుస్తూ ఉన్నాము కదా! పైగా ఆమెకు అలా పిలవక ఆమె పేరున పిలిస్తే కోపంకూడాను . . ." అన్నాడు రామనాథం.

"పక్కఇంటి ముకుందరావుగారి • పతీమణిని



గురించేనా?"

"అవును. . ."

"కాఫీ అన్నా కొన్ని ఇవ్వు..రాజీచేసిన పెద్దమనిషికి" అన్నాడు శర్మ.

కాఫీకొరకు సుగుణ లోపలకు వెళ్ళిపోయింది. అలా వెళ్ళిపోతూ "ఇలాంటిపనులు ఇక చెయ్యకండి" అని అన్నది.

★